## —కథానిక—

### ప్రతుకంతా "డాక్టరుగారూ!' అని పిలిపించుకొన్న ఆమె చివరిక్షణంలో "అమ్మా!" అన్న పిలుపుకి ఎందుకు పరితపించిపోయింది"?

"ఐ లెక్ యూ ప్రియా."

"ఐటూ"

"ప్రియా! ఐ వాంట్ యూ"

"బట్ ఐ నాట్"

"ఐ లవ్ యూ సోమచ్"

ప్రియ నవ్వింది.

కల కూజితంలా, సెలయేటి గలగలలా, పసిపాపలా హాయిగా నవ్వేసింది.

"ఎందుకు నవ్వు..."

చిన్న బుచ్చుకున్నట్టుగా అడిగాడు డా: ప్రవీణ్.

"ప్రేమంటే నవ్వొచ్చింది డాక్టర్..."

"ఇందులో నవ్వేందుకేముంది...?"

డాక్టర్! ఎంతోమంది యువతీ యువకులు ప్రేమ...ప్రేమ అంటోండగా విన్నాను. మీరు. అంటే నవ్వొచ్చింది."

నవ్వుతూ అంది ప్రియ.

డా: ప్రియ వంక నిశితంగా చూశాడు డా: ప్రవీణ్.

ప్రియ వ్యంగ్యంగా మాట్లాడుతోందా...?

లేక నిజంగానే ఈమెకు రాహిత్యం ఏమిటి...?

పసిపాప అంతఃకరణలా నిర్మలంగా, పవిత్రంగా వుంది ప్రియ వదనం.

ఆ హృదయంలో వ్యంగ్యానికీ, అబద్ధానికీ, మోసానికీ తావులేదు.

"డాక్టర్! చిన్న అనుమానం."

"యస్"

"ప్రేమంటే..."?

డాక్టర్ ప్రవీణ్ గుండె గొంతుకలో కొట్లాడింది.

ప్రేమంటే... ప్రేమంటే...

సృష్ట్యాది నుండీ ఇప్పటి వరకూ ఈ ప్రశ్నకు జవాబు చెప్పిన వారు లేరు.

"ఇక తనేం చెప్పగలడు..."

డా: ప్రవీణ్ గుండెకు సంబంధించిన పెద్ద పెద్ద ఆపరేషన్లు అవలీలగా చేసేయగలడేగానీ పట్టుమని పది మాటలు ఒకేసారి మాట్లాడలేడు.

మాటల కొరకు తడుముకున్నాడు.

"చెప్పండి డాక్టర్. ప్రేమంటే...?"

"ప్రేమను నిర్వచించడం చాలాకష్టమైన విషయం ప్రియా. నా దృష్టిలో ప్రేమంటే స్త్రీ పురుషులు ప్రాణప్రదంగా ఒకరినొకరు కోరుకోడం...".

"యూ మీన్ యుక్త వయస్సులో కలిగే వాంఛలకే మరోపేరు ప్రేమ... అంతేనా...?"

ఓ... గాడ్... అనుకున్నాడు ప్రవీణ్.

అపురూపమైన శిల్పం వంటి ఈ యువతిలో శిల



లక్షణాలు తప్ప మానవ సహజమైన కదలికే లేదా... జాజిపూవువంటి ప్రియలో కొంచెం కూ. ఆర్ద్రతాభావం కనిపించదే మార్దవమే లే. మనిషి...

ప్రియ మళ్ళీ అడిగింది...

"అయితే డాక్టర్! ప్రేమ అనేది కేవలం యువతీ యువకులకు మాత్రమే సంబంధించిన భావోద్రేకమంటారా...?

ఈమెకు అర్థం అయ్యేలా చెప్పడం ఎలా...?

"ప్రియా! ప్రేమను ఇదీ అని ఇంతవరకూ ఎవరూ నిర్వచించలేక పోయారు. తల్లీ బిడ్డల మధ్య మమతాను బంధం భార్యా భర్తల మధ్య అనురాగం సోదర సోదరీల మధ్య అనుబంధం ఇవన్నీ ప్రేమకు మరో రూపాలే..."

"నేను సెలవుల తరువాత డ్యూటీలో చేరేందుకు వచ్చేప్పుడల్లా అమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకుంటుంది...."

డాక్టర్: ప్రవీణ్ తనకో పెద్ద ఆధారం దొరికినట్లుగా ఆనంద పడ్డాడు.

"ఆ... ఆ... అదే... అదే... ప్రేమంటే..." అన్నాడు ఆత్రంగా.

"బట్, దట్స్ టూ బాడ్ సెంటిమెంటల్ ఫూలిష్‌నెస్"

డాక్టర్ ప్రవీణ్ అదిరిపడ్డాడు.

తల్లి బిడ్డకొరకు తపించడం తాపత్రయ పడటం ప్రియ దృష్టిలో సెంటిమెంటల్ ఫూలిష్‌నెస్.

హాస్పిటల్ అప్‌స్టెయిర్ కారిడార్‌లో నించుని మాట్లాడుకుంటున్నారు డా: ప్రియా, డా: ప్రవీణ్

సూర్యుడు సంధ్యాకాంతతో సరాగాలాడుతూ వసంతాలు కురిపిస్తున్నాడు.

సాయం సంధ్యారుణ కాంతుల్లో ముగ్ధమనోహరంగా వెలిగిపోతోంది ప్రియ రూపం.

విశాలమైన కనుదోయీ, సంపంగినాసికా, పలుచని ఎర్రని పెదిమలూ స్నిగ్ధ జ్యోత్స్న కాంతిని పోలిన

# ప్రొఫెషనల్

## కృష్ణజ

మేలిమిరంగు శరీరచ్ఛాయా జాజిపూల మృదుత్వం, మందారాల అందాలూ, వినీలమేఘం వంటి కేశపాశం... ప్రియలో ప్రోగుపోసిన కావ్య నాయిక అందాలు...

ఆమెవైపు తదేకంగా చూస్తూ అనుకున్నాడు ప్రవీణ్ ...

"ప్రియా! ఎప్పుడూ ఎవ్వర్నీ చూడాలని కోరదా నీ హృదయం...?"

"నో... డాక్టర్! నా మనసెప్పుడూ ఎవరికొరకూ తపించలేదు. మెంటల్ బ్యాలన్స్ లేకపోవడమే ఇలాంటి వాటికన్నీ కారణాలు అని నా అభిప్రాయం."

హతుశుడైనట్లు చూశాడు ప్రవీణ్.

రెండు సంవత్సరాలుగా డా: ప్రియతో కలిసి పని చేస్తున్నాడు ప్రవీణ్. పనిపట్ల ఆమె చూపే శ్రద్ధ, గౌరవం, అతనికి ముచ్చట కలిగిస్తాయి.

నిరంతరం క్రొత్త విషయాలను తెలుసుకోవాలని శ్రమించే ఆమె అతనికి ప్రేరణ.

అపురూపమైన ఆమె సౌందర్యం పట్ల ఆరాధన.

విలక్షణమైన ఆమె వ్యక్తిత్వం అతనికి పజిల్... ఈ రెండేళ్ళ కాలంలో స్త్రీ సహజమైన సిగ్గు, మొహమాటం, పిరికితనం వంటి వికారాలు ఆమెలో మచ్చుకు కూడా చూడలేకపోయాడు. తను చేయవలసిన పని అమితశ్రద్ధతో చేస్తుంది. ఒకవేళ కేస్ ఫెయిల్ అయి పేషెంట్ చనిపోయినా ఆమె ముఖం ఎప్పటిలా నిర్లిప్తంగా వుంటుందే తప్ప మరే భావమూ కనిపించదు.

"అయితే ప్రియా! నువ్వెప్పటికీ వివాహం చేసుకోవా...?

ప్రియ చిరునవ్వు నవ్వుతూ అంది.

"నా వివాహం అయిపోయింది డాక్టర్..."

"వాట్...?"

"యస్: డాక్టర్. నా వివాహం నా వృత్తితో జరిగిపోయింది. ఐ మారీడ్ మై ప్రొఫెషన్..."

"ప్రియా! నీ హృదయంలో నాపట్ల ప్రేమభావం అంకురించే వరకూ వేచి వుండగలవు. మరోసారి ఆలోచించు."

"సారీ డాక్టర్: ప్రేమ అనే ఫూలిష్ సెంటిమెంట్ నాకెప్పటికీ అంటదు"

"ప్రియా! ప్రేమ, మమత అనేవి మానవ సహజ గుణాలు జీవితంలో ప్రతిమనిషినీ ఎప్పుడో అప్పుడు ఆ భావాలు తాకకపోవు. మనకోసం బాధపడే హృదయం కొరకు ఓ కన్నీటి బొట్టును రాల్చగల మమతకొరకు హృదయం తపించి పోయే క్షణాలు ప్రతి మనిషి జీవితంలోనూ తప్పకుండా వుంటాయి అయితే ఆ భావలకు కొందరు ముందుగా స్పందిస్తే, కొందరు ఆలస్యంగా స్పందిస్తారు. అయితే స్పందన అనేదిమాత్రం మానవ సహజం" డాక్టర్: ప్రవీణ్ మాటలు ఆనాడు చాలా అయిష్టంగా నిర్లిప్తంగా విని వదిలేసింది ప్రియ.

ఆ తరువాత కూడా ఆమెను ప్రేమించి పెళ్ళాడ కోరిన డాక్టర్: ప్రభాకర్‌నూ, డా: దివాకర్‌నూ, డా: హిమవంత్‌నూ అలాగే మృదువుగా తిరస్కరించింది.

* * * * * * * * *

ప్రొఫెషన్... ప్రొఫెషన్... ప్రొఫెషన్... రాత్రీపగలూ మరో ఆలోచన లేకుండా ప్రొఫెషన్‌లో మునిగిపోయింది. మధ్య వయస్సు వచ్చేప్పటికి డాక్టరుగా జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించుకో గలిగింది. ఒకానొక బలహీన క్షణంలో తల్లి దండ్రుల ఒత్తిడికి లొంగిపోయి మిస్. ప్రియ, మిసెస్. ప్రియగా మారింది.

ఆ వెంటనే గర్భవతిగా అయ్యింది కూడా. కానీ తన గర్భాన్నీ, అందులో పెరిగే బిడ్డనూ సైంటిఫిక్ స్పెషిమన్‌గానే ట్రీట్ చేసిందే తప్ప తన రక్తంగా తన బిడ్డగా చూడలేక పోయింది డా: ప్రియ.

ఆమె ప్రేమ రాహిత్యానికి విసిగిపోయిన భర్త ఆమెను వదిలి విదేశాలకు వెళ్ళిపోయాడు.

వివాహబంధం అలా తెగతెంపులు అయినా డా: ప్రియ బాధపడలేదు.

ఎవరి జీవితాన్ని వాళ్ళు కళ్ళకు వచ్చిన విధంగా జీవిస్తారు... అంతే అని సరిపెట్టుకుంది.

ముద్దులు మూటకట్టే అమిత్ జన్యకూడా ఆమెలో మాతృత్వపు పొరలను స్పృశించలేదు.

అమిత్ ఆలనా, పాలనా కొరకు ఒక ఆయాను, ఏర్పాటు చేసింది. వచ్చీ రాని ముద్దు మాటలు మాట్లాడే వయసులో అమిత్ అయా, నర్సులలాగే ప్రియను, "డాక్టరుగారూ..." అని పిలిచే వాడు. ఆ పిలుపును సవరించి, "మమ్మీ" అని వెంటపడే అమిత్ ముద్దు మాటలు విని, "అలాగే... అనేది కానీ ఆ పసికందులోని ఆత్మీయతాభావం ఆమె మనస్సుకు తాకేది మనస్సును తాకేది కాదు. అమిత్‌కు చదువుకునే వయస్సు రావడంతో డా: ప్రియ మంచి కాన్వెంట్ స్కూల్లో చేర్పించింది.

అమిత్ అభివృద్ధికి కావలసిన సకల సౌకర్యాలూ సమకూర్చింది. అతని చదువుల గదిని ఓ ప్రయోగశాలగా తీర్చిదిద్దింది. అతని చదువు సంధ్యలపట్ల అమితమైన శ్రద్ధ కనపరిచేది. అమిత్ చదువులోనూ ఆటల్లోనూ కూడా చురుగ్గా పాల్గొంటూ అన్నింటా నంబర్‌వన్‌గా వున్నందుకు గర్వించేది.

డా: ప్రియ తన ప్రొఫెషన్‌లో పడి ప్రపంచాన్ని మరిచిపోయినా కాలగమనంలో అమిత్ యువకుడయ్యాడు.


చదువులో ఒక్కోమెట్టే ఎక్కి వచ్చి అతి చిన్న వయస్సులోనే ప్రతిభగల డాక్టరయ్యాడు.

కార్డియాలజీలో స్పెషలైజ్ చేశాడు. ఫారిన్ ఛాన్స్ సంపాదించాడు. డా: ప్రియ ఆ వార్తను చాలా సాధారణంగా రిసీవ్ చేసుకుంది. అమిత్‌కు సెండాఫ్ ఇచ్చేందుకు ఎయిర్‌పోర్ట్‌కు వెళ్ళింది.

ఇప్పుడామెకు యాభై ఐదేళ్ళు. దేశంలో వున్న అతికొద్ది మంది మంచి డాక్టర్లలో ఆమె ఒకరు. వయస్సుతో పాటుగా పనిపట్ల శ్రద్ధ కూడా పెరుగుతూనే వచ్చి ఆమెను ఉన్నతస్థానంలో నిలబెట్టింది.

ప్లేన్ రన్‌వేమీద ఆగివుంది.

ప్రయాణీకులను వచ్చి కూర్చోమంటూ తన



మధురమైన స్వరంతో ఎనౌన్స్ చేసింది ఎనౌన్సర్.

అమిత్ వెళ్ళబోతూ అన్నాడు "గుడ్ బై... డాక్టర్..."

అదిగో... అప్పుడే ...అప్పుడే మొదటి సారిగా డా: ప్రియ తల్లి ప్రేగు కదిలింది.

"ఓ.కే. విష్ యూ ఆల్ ద బెస్ట్..." అంది గొంతు పెగుల్చుకుని. అమిత్ చకచకా అడుగులు వేస్తూ ప్లేన్‌వేపు వెళ్ళాడు. అమిత్‌ను ఒక్కసారి గుండెలకు హత్తుకోవాలనే పిచ్చికోరిక ఆమెను ఊపేసిందో క్షణం.

అమిత్‌ను వెళ్ళనివ్వకు... ఆపేసేయ్ ... అంది ఆమెలోని తల్లి ప్రేమ.

"అమి..." అంటూ గుండెలను చీల్చుకుని వచ్చిన పిలుపు పెదవులు దాటి మాత్రం రాలేదు.

అమిత్ ఒక్కసారి వెనుదిరిగి చూస్తాడేమో... అని ఆశగా చూసింది. ఒక్కసారి... ఒక్కసారి అమిత్ వెనుదిరిగి చూస్తే బాగుండునని కోరుకుంది. అమిత్ వెనుదిరిగి చూడకుండానే చకచకా స్టెప్స్ ఎక్కి లోపలికి వెళ్ళిపోయాడు.

డా: ప్రియ గాలిలోకి చెయ్యి ఊపింది... అమిత్‌కు అందాలనే ఆశతో... ప్రయాణీకులు ఎక్కడం పూర్తికాగానే తలుపులు మూసుకున్నాయి. అదిగో... అప్పుడు... అప్పుడ చేరింది... డా: ప్రియ కళ్ళల్లోకి ఓ కన్నీటి తెర. కర్చీఫ్‌తో తుడుచుకొంటున్నా కొద్దీ ఊరుతోందా తడి. ప్లేన్ గాలిలో లేచింది.

మసకబారిన కళ్ళతో చూస్తూండిపోయిందా తల్లిగాని తల్లి... ఏరోడ్రోంనుండి ఇంటికి వచ్చిన ప్రియ జీవితంలో మొదటిసారిగా వంటరితనం ఫీలయ్యింది. అమిత్ వుండగా ఇద్దరి మధ్య పెద్దగా కాంటాక్ట్స్ లేకపోయినా, ఇప్పుడు మాత్రం అమిత్ లేని లోటు స్పష్టంగా తెలుస్తోంది.

క్రమేపీ ఆ వంటరితనం పెరిగి పెరిగి పెద్ద బ్రహ్మరాక్షసిలా తనను కబళించేందుకు సిద్ధంగా వున్నట్లనిపిస్తోందామెకు.

అమిత్ ఎలా వున్నాడో... ఏం చేస్తున్నాడో... అనే ఆలోచనలు చిత్రంగా ఆమెను వశపరుచుకున్నాయి.

అమిత్... అమిత్... అమిత్...

ప్రతిక్షణం ఆమె కళ్ళల్లో అమిత్, ఆలోచనల్లో అమిత్... గుండెల్లో అమిత్... ఇంతకుముందెన్నడూ



## నీలం ప్రేమ

సన్నీడియోల్ తమ్ముడు బాబీ డియోల్‌తో నీలం ప్రేమ మంచి రసపట్టులో పడింది. త్వరలో వీరి వ్యవహారం పెళ్ళివరకూ వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు.

అనుభవించి ఎరుగని వేదన ... ఆరాట... పరితాపం అమిత్‌ను చూడాలనే గాఢమైన కోరిక హృదయాన్నంతటినీ ఆక్రమించగా కలిగిన వేదన.

అప్పటికప్పుడు ఈ అవరోధాలన్నింటినీ దాటి వెళ్ళి కొడుకుని ఆర్తిదీరా గుండెలకు హత్తుకోవాలనీ, చెంపలు నిమరాలనీ, ప్రేమగా ముద్దాడాలనే గాఢమైన కోరిక...

ప్రేమ!!! ప్రేమంటే ఇదేనా...?

తననింతగా క్షోభ పెడ్తున్న ఈ ప్రేమ ఇంతకాలం ఎక్కడ దాక్కుంది? అమ్మ కన్నీళ్ళకు అర్థం ఇప్పుడు... ఇంతకాలానికి బోధపడ్తోంది. ప్రవీణ్ వీడికోలులోని ఆత్మీయతకు అర్థం ఇప్పుడు అవగతమవుతోంది. డా: ప్రియ కళ్ళల్లోకి మాటి మాటికీ తడిచేరి అవి ఉప్పొంగి జలపాతాలను అమిత్ వెళ్ళిన నెలకు ఒక్క లెటర్ వ్రాశాడు క్లుప్తంగా.

గుడ్ మార్నింగ్ డాక్టర్!

ఇక్కడంతా ఓ.కే. ఎడ్జస్ట్ అవుతున్నాను... అమిత్ ఆ లెటర్ ఆమె గుండెను పిండింది. అమిత్ నుండి ఆమె కోరుకున్న అమిత్ నోట ఆ పిలుపు ఎంత మధురంగా వుంటుందో...: కానీ, అమిత్ పసితనం నుండీ ఎరుగని, కోరుకున్న ఆ మమకారపు పూట ఇప్పుడు తనను ముంచెత్తుతోందని వాడికెలా తెలుస్తుంది! అప్పటికప్పుడే అమిత్‌కు లెటర్‌వ్రాసి, మరుక్షణంనుండీ అతని జవాబు కొరకు ఎదురుచూడ్డం ప్రారంభించింది. ఇప్పుడు అమిత్‌నుండి వచ్చే జాబు కొరకు నిరీక్షించడం ఆమె నిత్యకృత్యం అయిపోయింది.

ఆ తరువాత మరో రెండేళ్ళకు...

"డాక్టర్! నేను పెళ్ళి చేసుకుంటున్నాను..." అని వ్రాశాడు అమిత్. అంతే... అదే ఆఖరి జాబు.

కానీ, డా: ప్రియ మాత్రం అమిత్ జాబు కొరకు నిరీక్షించడం మానలేదు.

కొడుకులూ, కోడళ్ళ ఆదరణలో మనుమల ముద్దు పలుకులతో, వారినుండి చిన్ని చిన్ని సేవలు అందుకుంటూ, హాయిగా, నిశ్చింతంగా కాలక్షేపం చేసే అదృష్టవంతులను అనేక మందిని చూసింది.

అంతేకాదు. వృద్ధాప్యంలో నా అనే తోడు లేక మమత కోసం మొహం వాచిపోయిన అర్తులను చూసింది. కానీ అవేవీ అప్పుడు మనస్సుకు అంటలేదు.

అమికి పిల్లలు ఎందరో...? తన జీవితం ముగిసిపోయేలోపైనా అమిని అతని కుటుంబాన్నీ చూడగలుగుతుందా...?

"నానమ్మా..." అనే పిలుపు వృద్ధాప్యంలో చేతికర్రలా రక్షణ ఇస్తుంది.

"నానమ్మా! పిన్‌బోర్డ్ ఆడుకుందాం రా..."

"మమ్మీ! భోంచేద్దాం రా..."

"అత్తయ్యా! మీకు ఇష్టమని గులాబ్ జాం చేశాను."

అమిత్, అతని భార్యా పిల్లలూ వచ్చినట్లూ ఊహించుకున్న డా: ప్రియ ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతోంది... ఆమె కళ్ళల్లో ఆనందాశ్రువులు...

"డాక్టర్! మీరు... మీరు... ఏడుస్తున్నారా...?"

ఫొటో ఫ్రేంలోని అమిత్ ఫోటో ఆశ్చర్యంగా ప్రశ్నిస్తున్నట్లనిపించి ఆర్తిగా ఫొటో వంక చూసింది డా: ప్రియ.

చిరునవ్వులు చిందిస్తూన్న అమిత్ కళ్ళల్లో కాంతి వుంది. ఆ ముఖంలో విజ్ఞానం, సౌందర్యం పోటీ పడుతున్నాయి. అయినా పసితనంలోని అమాయకత్వం కూడా వుంది.

"నాన్నా! అమీ! నేను డాక్టరును కాను. మీ అమ్మను..." ఫోటోను ఉద్దేశించి గొణుగుతూ చెప్పింది ప్రియ.

*





## ఆత్మరక్షణకు ఆటోమాటిక్ పిస్టల్

(లైసెన్స్ అవసరం లేదు)

పూర్తి ఆటోమాటిక్ 6 రౌండ్ల ఫోల్డింగ్ పిస్టల్ మిమ్మల్ని దొంగల నుండి క్రూరమృగాల నుండీ కాపాడుతుంది. పెద్ద శబ్దంతో మిరుమిట్లు గొలుపుతుంది. ఇంగ్లీషు మోటల్ పిస్టల్ వల్ల రంగుది 155 రూ: (ఒరిజినల్ లెదర్ కేసు, 100 బుల్లెట్లు ఉచితం) మొదట వచ్చిన 25 ఆర్డర్లకు బంగారు గొలుసు ఉచితం. పోస్టేజి రూ: 20 అదనం.

TOSHIBA TRADERS (15), P.B: 41, FARIDABAD: 121 001.